# తెలుగు

## ప్రశ్న పత్రాలు తయారు చేసిన వారు

ప్రాథమిక స్థాయి:- (1వ తరగతి నుండి 5వ తరగతి వరకు)

1. జి. దుర్గారావు, ఎస్.ఆర్.జి,కృష్ణా
2. ఎమ్. శ్రీరంగాచారి, ఎస్.ఆర్.జి, వరంగల్
3. కె. దాలినాయుడు, ఎస్.ఆర్.జి, విజయనగరం

ప్రాథమికోన్నత స్థాయి:- (6, 7 , 8 తరగతులు)

1. టి. రామాంజనేయులు, ఎస్.ఆర్.జి, అనంతపురం,9490737552
2. ఇ. వెంకటశ్వర శర్మ,ఎస్.ఆర్.జి,మహబూబ్‌నగర్,

# సమ్మేటివ్ మదింపు పత్రం తయారీకి సూచనలు
# తెలుగు

---

- తెలుగు విషయంలో విద్యా ప్రమాణాల ఆధారంగా సమ్మేటివ్ పత్రాలు తయారు చేయడమైనది.
- ఇందులో మౌఖిక, రాత పరీక్షలకు సంబంధించిన పరీక్షాంశాలుంటాయి
- పరీక్షాంశాలు తరగతి స్థాయిని అనుసరించి రూపొందించడం జరిగింది.
- ఏ ఏ తరగతికి, ఏ ఏ ప్రమాణానికి ఎన్ని పరీక్షాంశాలుండాలో భారత్వ పట్టికలో సూచించడమైనది. వాటి ఆధారంగానే ప్రశ్నప్రతం రూపొందించుకోవాలి.
- సమేటివ్ మదింపు పత్రంలో విద్యాప్రమాణాలు రోమన్ అంకెల ద్వారా సూచించడమైనది. అవి.

**1, 2 తరగతుల విద్యాప్రమాణాలు**

⇒ I – వినడం, మట్లాడడం

⇒ II – ధారాళంగా చదవడం - అవగాహనతో చెప్పడం

⇒ III – రాయడం - ఉక్తలేఖనం

⇒ IV – సృజనాత్మక వ్యక్తీకరణ

**3 నుండి 8వ తరగతులకు విద్యా ప్రమాణాలు**

⇒ I – వినడం - మాట్లాడడం

⇒ II – చదవడం - రాయడం

⇒ III – స్వీయరచన

⇒ IV – పదజాలం

⇒ VI – సృజనాత్మకత

⇒ VII – ప్రశంస / ప్రాజెక్టు పని

⇒ VIII – భాషాంశాలు (భాషను గురించి తెలుసుకొందాం!)

- తెలుగులో స్థాయిని బట్టి ఎన్ని విద్యా ప్రమాణాలుంటే అన్ని విభాగాలుండాలి
- 1,2 తరగతులలో వినడం - మాట్లాడడం, ధారాళంగా చదవడం, సృజనాత్మక వ్యక్తీకరణ ప్రమాణాలను (I, II, IV విభాగాలను) మౌఖికంగానే నిర్వహించాలి. రాయడం - ఉక్తలేఖనం ప్రమాణాన్ని పూర్తిగా రాత పరీక్షగా నిర్వహించాలి. (III విభాగం)
- 3వ తరగతి నుండి 8వ తరగతి వరకు వినడం - మాట్లాడడం,ప్రశంస (I, VI విభాగలు) లోని అంశాలను మౌఖిక పరీక్ష ద్వారా నిర్వహించాలి.
- ఈ మౌఖిక పరీక్ష విధిగా నిర్వహించాలి. తరగతిలో విద్యార్థుల సంఖ్యను దృష్టిలో ఉంచుకొని రాతపరీక్షకు ముందుగానీ, తరువాత గానీ నిర్వహించుకోవచ్చు. రాత పరీక్ష తరువాత నిర్వహించాలంటే దానికి తగిన సమయాన్ని దృష్టిలో ఉంచుకొని పూర్తి చేయాలి.
- మిగిలిన విభాగాలు II, III, IV, VIII లలోని అంశాలను పరీక్షకు నిర్ధేశించిన సమయంలో (21/2 గంటలు) రాత పరీక్షగా నిర్వహించాలి.
- 1, 2, 3, 4, 5 తరగతులలో ప్రాజెక్టుకు సంబంధించిన ప్రశ్నలు పరీక్షలో ఇవ్వకూడదు
- 6, 7, 8 తరగతులలో ప్రాజెక్టుకు, ఉపవాచకానికి సంబంధించిన ప్రశ్నలు పరీక్షలో ఇవ్వకూడదు.
- ప్రతి విభాగంలో 3, 4, 5 ప్రశ్నలు ఇవ్వడం జరిగింది.
- ప్రశ్నాపత్రం తయారు చేయడానికి ముందుగా విద్యాప్రమాణాల ఆధారంగా పరీక్షాంశాలను తయారు చేసుకోవాలి.

## విద్యాప్రమాణాలు - ప్రశ్నించే విధానం.

### 1. వినడం - మట్లాడడానికి పరీక్షాంశాలు

గేయం, కథ, పద్యం, పాఠ్యాంశం, అపరిచిత అంశం, కవిత మొదలగు అంశాలలో ఏదైనా ఒకదానిని వినిపించి, దానికి సంబంధించిన 4 ప్రశ్నలు తయారు చేసుకొని అడగాలి.

2. **చదవడం - రాయడం పరీక్షాంశాలు:**

ఇందులో 3 అంశాలు ఇచ్చి ప్రతి అంశానికి 4 ప్రశ్నలు ఇవ్వాలి.

- పద్యం / గేయం / కవిత ఇచ్చి వాటి భావాన్ని రాయించడం.
- ఒక పేరా ఇచ్చి చదివించడం దానికి సంబంధించిన 4 ప్రశ్నలు ఇచ్చి సమాధానాలు రాయించడం
- ఏదైనా ఒక ఆంశాన్ని ఇవ్వడం 4 ప్రశ్నలు తయారు చేయించడం
- ఒక అంశాన్ని తప్పులతో ఇవ్వడం, వాటిని గుర్తింపజేసి, సరిచేసి రాయించడం
- పద్య / గేయ పంక్తులను తారుమారు చేసి ఇవ్వడం వాటిని సరిచేసి వరుస క్రమంలో రాయించడం.

పై విధంగా మరికొన్ని పరీక్షాంశాలు తయారు చేసుకొని ప్రశ్నాపత్రంలో ఇవ్వాలి.

3. **స్వీయ రచన - పరీక్షాంశాలు**

- ఇందులో లఘు, వ్యాసరూప ప్రశ్నలు ఇవ్వాలి.
- లఘు ప్రశ్నలు 5 ఇచ్చి 3 ప్రశ్నలకు సమాధానం రాయించాలి
- వ్యాసరూప ప్రశ్నలు 3 ఇవ్వాలి. 2 ప్రశ్నలకు సమాధానం రాయించాలి.
- గ్రేడింగ్ మాత్రం మొత్తం 5 ప్రశ్నలకు ఇవ్వాలి.
- స్వీయరచనలో ఇచ్చే ప్రశ్నలు పాఠ్యాంశంతో పాటు, సొంతంగా ఆలోచించి రాయడానికి అవకాశం ఉన్న ప్రశ్నలు ఇవ్వాలి.

4. **పదజాలం - పరీక్షాంశాలు**

- ఇందులో 3 అంశాలు ఇవ్వాలి. ప్రతి అంశానికి 4 ప్రశ్నలు ఇవ్వాలి.
- అర్థాలు, వ్యతిరేక పదాలు, ప్రకృతి, వికృతులు, పర్యాయపదాలు, నానార్థాలు, జంటపదాలు, సొంత వాక్య పదాలు, వర్ణమాల అంశాలు పరీక్షాంశాలుగా ఇవ్వాలి.

**5. సృజనాత్మకత - పరీక్షాంశాలు :-**

దీనిలో ప్రాథమికోన్నత స్థాయిలో ఒక ప్రశ్న ప్రాథమికోన్నత స్థాయిలో 3 ప్రశ్నలు ఇవ్వాలి. ఒకదానికి సమాధానం రాయించాలి. ఈ మూడు ప్రశ్నలలో మౌఖిక, రాత, ప్రదర్శనకు అవకాశం ఉండే ప్రశ్నలు ఇవ్వాలి.

- చిత్రాలు గీయించి వర్ణించి రాయించడం
- గేయాలను అభినయిస్తూ పాడించడం
- సన్నివేశాంశాన్ని ఇచ్చి ప్రదర్శింపజేయడం
- ఒక ప్రక్రియను వివిధ రూపాల్లోకి మార్చి రాయించడం
- కవితలు / గేయాలు పొడిగించి రాయించడం
- సొంతంగా కథలు రాయించడం
- కరపత్రాలు తయారు చేయించడం మొదలైనవి.

**6. ప్రశంస - పరీక్షాంశాలు :-**

- ఇందులో 3 ప్రశ్నలు ఇవ్వాలి. ఒకదానికి సమాధానం రాయించాలి.
- భాషను ప్రశంసిస్తూ అభిప్రాయాలు చెప్పించే ప్రశ్నలు
- ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు సహాయ సహకారాలు అందించడం పై స్పందించే ప్రశ్నలు.
- ఇతరులు చేసిన పనులను మెచ్చుకుంటూ అభినందింపచేయు ప్రశ్నలు
- మానవతా, నైతిక విలువలు పెంపొందింపజేయు ప్రశ్నలు ఇవ్వాలి.

**7. భాషాంశాలు- పరీక్షాంశాలు :-**

- ఇందులో 3 అంశాలు ఇవ్వాలి. ప్రతి అంశానికి 4 ప్రశ్నలు ఉండాలి.
- సంధులు, సమాసాలు, విగ్రహవాక్యాలు, విభక్తులు, భాషాభాగాలు, వాక్యాలు, కాలాలు, అలంకారాలు, ఛందస్సుకు సంబంధించిన ప్రశ్నలు ఉండాలి.

# తెలుగు

## జవాబు పత్రాల మూల్యాంకనం - గ్రేడింగ్

➢ జవాబు పత్రాలను ఉపాధ్యాయులు 5 పాయింట్ స్కేలు ప్రకారం మూల్యాంకనం చేయాలి. ఉపాధ్యాయులు ప్రతి విద్యా ప్రమాణంలోని ప్రశ్నలకు A+, A/B+/B/C గ్రేడులను ఇవ్వాల్సి ఉంటుంది. వివిధ గ్రేడుల విలువలు (పాయింట్) ను కింది విధంగా మనం గుర్తించుకోవాలి.

| గ్రేడు | గ్రేడు వ్యాప్తి నుండి - వరకు | గ్రేడు వివరములు | పాయింట్లు |
|---|---|---|---|
| C గ్రేడు | 0 నుండి 0.5 వరకు | తప్పనిసారిగా సహాయం అవసరం Need Help | 0 |
| B గ్రేడు | 0.5 నుండి 1.5 వరకు | పర్వాలేదు Fair | 1 |
| B+ గ్రేడు | 1.6 నుండి 2.5 వరకు | తృప్తికరం Good | 2 |
| A గ్రేడు | 2.6 నుండి 3.5 వరకు | ఉన్నతి ప్రగతి Excellent | 3 |
| A+ గ్రేడు | 3.6 నుండి 4.0 వరకు | అత్యున్నత ప్రగతి Out Standing | 4 |

జవాబులకు పై గ్రేడులను ఇవ్వాలి. అనంతరం గ్రేడుల పాయింట్లను వాటికి ఆపాధించాలి. వాటి మొత్తాన్ని ప్రశ్నల సంఖ్యచే భాగించాలి. ఫలితాన్ని బట్టి ఆ విద్యాప్రమాణంలో$A^+$, A / $B^+$ /B / C గ్రేడును నిర్ధారించాలి. ఉదాహరణలను ఇప్పుడు చూద్దాం.

# సామర్థ్యాలు వారీగా గ్రేడింగ్ విధానంపై అవగాహన

**I. వినడం - మాట్లాడడం :-**

ఈ సామర్థ్యాలో ఒక అంశం ఇచ్చి 4 ప్రశ్నలు ఇచ్చినప్పుడు 4 ప్రశ్నలకు సమాధానం చెప్పే $A^{+}$.3 ప్రశ్నలకు సమాధానం చెప్పే A. గాను, 2 ప్రశ్నలకు సమాధానం చెప్తే B. గాను అసలే చెప్పకుంటే C. గ్రేడులు ఇవ్వాలి.

**II. చదవడం - రాయడం :-**

ఇందులో మూడు అంశాలు ఇచ్చినప్పుడు గ్రేడింగ్ విధానం.

- పద్యం / గేయం / కవిత ఇచ్చి భావం రాయమన్నప్పుడు ఎటువంటి తప్పులు లేకుండా సరిగా రాస్తే $A^{+}$ గాను, ఒకటి రెండు తప్పులతో రాస్తే A గాను, మిగితా సమయల్లో భావక్రమాన్ని బట్టి $B^{+}$,B గాను ఏమీ రాయకపోతే C గా గ్రేడులు ఇవ్వాలి.
- పేరా ఇచ్చి, ప్రశ్నలకు సమాధానాలు రాయమన్నప్పుడు 4 ప్రశ్నలకు సరిగా రాస్తే $A^{+}$ 3 ప్రశ్నలకు రాస్తే A గాను, రెండు ప్రశ్నలకు రాస్తే $B^{+}$ గా, ఒక ప్రశ్నకు రాస్తే B గాను, ఏమీ రాయకపోతే C గా గ్రేడులు ఇవ్వాలి.
- పేరాలో తప్పులు ఇచ్చి, గుర్తించి, సరిచేసి రాయమన్నప్పుడు పేరాలోనా 4 తప్పులు గుర్తించగల్గితే $A^{+}$ గాను, 3 తప్పులు గుర్తిస్తే A గాను, 2 తప్పులను గుర్తించి సరిగా రాయగల్గితే $B^{+}$ గాను, ఒక తప్పును గుర్తించి సరిగా రాస్తే B గాను ఏమీ రాయకపోతే C గాను గ్రేడులు ఇవ్వాలి.
- ఇలా ఏ అ ంశాన్ని ఇచ్చిన గ్రేడులు ఈ విధంగానే నిర్ణయించాలి.
- ఈ విద్యాప్రమాణం గ్రేడును ఎలా నిర్ణయించాలో చూద్దాం.

ఉదా.. ఒకటవ అంశం గ్రేడు $A^{+}$ - విలువ- 4 పాయింట్లు

రెండవ అంశం గ్రేడు B - విలువ - 1 పాయింట్లు

మూడవ అంశం గ్రేడు C - విలువ - 0 పాయింట్లు

3అంశాల మొత్తం పాయింట్లు = 5

మొత్తం అంశాలు = 3

అంటే $\frac{5}{3} = 1.6$ గ్రేడు = B

చదవడం - రాయడం విద్యాప్రమాణం గ్రేడు = B

III. **స్వీయ రచన:**

ఇందులో లఘు, వ్యాసరూప ప్రశ్నలలో మొత్తం 5 ప్రశ్నలకు సమాధానం రాయాలి. ఈ ప్రశ్నలకు సమాధానం రాసిన విధానం బట్టి గ్రేడింగ్ ఇవ్వాలి. అంటే సరిగా రాస్తే $A^+$ గాను, మిగితా సందర్భాలలో సమాధానాన్ని బట్టి A, $B^+$, B గాను ఏ ప్రశ్నకు సమాధానం రాయకపోతే C గా గ్రేడులు ఇచ్చి వాటి ఆధారంగా ఆ విద్యాప్రమాణం గ్రేడు ఇవ్వాలి.

ఉదా..

1వ ప్రశ్న - గ్రేడు - $A^+$ విలువ = 4 పాయింట్లు

2వ ప్రశ్న - గ్రేడు - $B^+$ విలువ = 2 పాయింట్లు

3వ ప్రశ్న - గ్రేడు - C విలువ = 0 పాయింట్లు

4వ ప్రశ్న - గ్రేడు - B విలువ = 1 పాయింట్లు

5వ ప్రశ్న - గ్రేడు - A విలువ = 3 పాయింట్లు

మొత్తం పాయింట్లు = 10

మొత్తం ప్రశ్నలు = 5

గ్రేడు $\frac{10}{5} = 2$ పాయింట్లు గ్రేడు = B

**IV. పదజాలం - VII భాషాంశాలు : -**

ఇందులో ప్రతి విద్యా ప్రమాణంలో 3 అంశాలు ఉంటాయి. ప్రతి అంశంలో 4 ప్రశ్నలు ఉంటాయి. ఈ నాలుగు ప్రశ్నలకు సరియైన సమాధానం రాస్తే $A^+$ గాను, 3 ప్రశ్నలకు సరియైన రాస్తే A గాను, 2 ప్రశ్నలకే సరియైన సమాధానం రాస్తే $B^+$ గాను, 1 ప్రశ్నకు సమాధానం రాస్తే B గాను, నాలుగు తప్పుగా రాసిన, ఏమీ రాయకపోయినా C గ్రేడు గాను గ్రేడింగ్ ఇవ్వాలి.

ఉదా.. పదజాలం గ్రేడింగ్‌ను పరిశీలిద్దాం.

1వ అంశంలోని 4 ప్రశ్నల గ్రేడింగ్ = A. విలువ 3 పాయింట్లు

2వ అంశంలోని 4 ప్రశ్నల గ్రేడింగ్ = $B^+$. విలువ 2 పాయింట్లు

3వ అంశంలోని 4 ప్రశ్నల గ్రేడింగ్ = $A^+$. విలువ 4 పాయింట్లు

3 అంశాలలోని మొత్తం పాయింట్లు = 9

అంశాల మొత్తం = 3

గ్రేడు $\frac{9}{3} = 3$ పాయింట్లు గ్రేడు = A

ఈ విధంగానే భాషాంశాల విద్యాప్రమాణానికి గ్రేడు ఇవ్వాలి.

**V. సృజనాత్మకత : VI. ప్రశంస విద్యాప్రమాణాలు :**

ఇందు ప్రతి విద్యా ప్రమాణంలో 3 ప్రశ్నలు ఉంటాయి. ప్రతి విద్యాప్రమాణంలోని 3 ప్రశ్నలలో ఒక ప్రశ్నకు సమాధానం రాయాలి. సమాధానం రాసిన దానిని బట్టి $A^+$, A, $B^+$, B, C గ్రేడులుగా ఇవ్వాలి.

## సబ్జెక్టు గ్రేడు నిర్ణయం :-

తెలుగు సబ్జెక్టులో 7 విద్యాప్రమాణాలు ఉన్నపుడు ఒక విద్యార్థికి వరుసగా B, $B^+$, A, $A^+$, C, C, B గ్రేడులు వచ్చినపుడు సబ్జెక్టు గ్రేడు కింది విధంగా నిర్ణయించాలి.

| విద్యాప్రమాణాల సంఖ్య | గుర్తించిన గ్రేడు | విలువ (పాయింట్లలో) |
|---|---|---|
| 1 | B | 1 |
| 2 | $B^+$ | 2 |
| 3 | A | 3 |
| 4 | $A^+$ | 4 |
| 5 | C | 0 |
| 6 | C | 0 |
| 7 | B | 1 |
| **మొత్తం పాయింట్లు** | | 11 |

సబ్జెక్టు గ్రేడు $\dfrac{\text{మొత్తం పాయింట్లు}}{\text{విద్యాప్రమాణాల సంఖ్య}}$ $\dfrac{11}{7}$ = 1. 57 = B + గ్రేడు

ఒక విద్యార్థికి తెలుగు సబ్జెక్టులో వచ్చిన గ్రేడు B + గ్రేడు.

**ఉదాహరణ 3:** విద్యార్థి గ్రేడు నిర్ణయం: ఒక విద్యార్థికి అన్ని సబ్జెక్టులలో వచ్చిన గ్రేడుల ఆధారంగా వాటి పాయింట్ల మొత్తాన్ని సబ్జెక్టుల సంఖ్య చేత భాగిస్తే ఆ విద్యార్థి గ్రేడు వస్తుంది.

**ఉదాహరణ 4:** తరగతి గ్రేడు నిర్ణయం: ఒక తరగతిలోని విద్యార్థులందరి గ్రేడుల ఆధారంగా వాటి పాయింట్ల మొత్తాన్ని విద్యార్థులు సంఖ్య చేత భాగిస్తే ఆ తరగతి గ్రేడు వస్తుంది.

**ఉదాహరణ 5:** పాఠశాల గ్రేడు నిర్ణయం: ఒక పాఠశాలలోని తరగతివారీ గ్రేడుల ఆధారంగా వాటి పాయింట్ల మొత్తాన్ని తరగతుల సంఖ్యచేత భాగిస్తే పాఠశాల గ్రేడు వస్తుంది.

## రాజీవ్ విద్యామిషన్ (ఎస్.ఎస్.ఎ) ఆంధ్రప్రదేశ్
## సమ్మేటివ్ మదింపు పత్రం తయారీ - భారత్వపు పట్టిక
### విషయం : తెలుగు
### 1వ తరగతి నుండి 8వ తరగతి వరకు

| విద్యాప్రమాణం | | | I | | II | | III | | IV | | V | | VI | | VII | | VIII | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| తరగతి | మౌఖికం | రాత | అంశం | ప్రశ్నల సంఖ్య | అంశం | ప్రశ్నల సంఖ్య | అంశం | ప్రశ్నల సంఖ్య | అంశం | ప్రశ్నల సంఖ్య | అంశం | ప్రశ్నల సంఖ్య | అంశం | ప్రశ్నల సంఖ్య | అంశం | ప్రశ్నల సంఖ్య | అంశం | ప్రశ్నల సంఖ్య |
| 1 | 80% | 20% | 1 | 4 | 3 | 12 | 3 | 12 | 1 | 1 | - | - | - | - | - | - | 8 | 29 |
| 2 | 70% | 30% | 1 | 4 | 3 | 12 | 3 | 12 | 1 | 1 | - | - | - | - | - | - | 8 | 29 |
| 3 | 40% | 60% | 1 | 4 | 3 | 12 | 2 | 5 | 3 | 12 | 1 | 1 | 1 | 1 | 3 | 3 | 14 | 38 |
| 4 | 40% | 60% | 1 | 4 | 12 | 9 | 2 | 5 | 3 | 12 | 1 | 1 | 1 | 1 | 3 | 3 | 14 | 38 |
| 5 | 30% | 70% | 1 | 4 | 12 | 9 | 2 | 5 | 3 | 12 | 1 | 1 | 1 | 1 | 3 | 3 | 14 | 38 |
| 6 | 20% | 80% | 1 | 4 | 3 | 9 | 2 | 8 | 3 | 12 | 1 | 3 | 1 | 3 | 3 | 4 | 14 | 43 |
| 7 | 20% | 80% | 1 | 4 | 3 | 9 | 2 | 8 | 3 | 12 | 1 | 3 | 1 | 3 | 3 | 12 | 14 | 51 |
| 8 | 20% | 80% | 1 | 4 | 3 | 9 | 2 | 8 | 3 | 12 | 1 | 3 | 1 | 3 | 3 | 12 | 14 | 51 |